# యువభారతి

## సాహితీ సాంస్కృతిక సంస్థ

## ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్

### సంయుక్తాధ్వర్యంలో

# భారత స్వాతంత్ర్య అమృతోత్సవ సదస్సు

**'అమృత భారతి', 'మహతి' పునర్ముద్రణ గ్రంథాల ఆవిష్కరణ**

ఆదివారం 14 ఆగస్టు 2022 ఉదయం 10 గం॥లకు
ఐఐఎంసి ఆడిటోరియం, టెలిఫోన్ భవన్ ప్రక్కన, లక్డికాపూల్

| | | |
|---|---|---|
| సభాధ్యక్షులు | : | **ఆచార్య వంగపల్లి విశ్వనాథం**<br>ఛైర్మన్, ఐఐఎంసి |
| ముఖ్య అతిథి | : | **డా॥ కె.వి. రమణాచారి,** ఐఎఎస్(రి)<br>తెలంగాణ ప్రభుత్వ సలహాదారు |
| గౌరవ అతిథులు | : | **జస్టిస్ ఎ. రామలింగేశ్వర రావు**<br>ఉభయ తెలుగు రాష్ట్రాల<br>హైకోర్టు పూర్వ న్యాయమూర్తి<br>**శ్రీ ఎం.వి.ఎస్. ప్రసాద్,** ఐ.ఎ.ఎస్(రి) |
| ఆత్మీయ అతిథి | : | **శ్రీ తిరుమల శ్రీనివాసాచార్య**<br>గౌరవాధ్యక్షులు, యువభారతి |

## సహృదయులందరూ ఆహ్వానితులే

**డా॥ ఆచార్య ఫణీంద్ర**
అధ్యక్షులు
**యువభారతి**

**చల్ల ప్రసన్న**
కార్యదర్శి
ఐఐఎంసి

**జీడిగుంట వెంకట్రావు**
కార్యదర్శి
**యువభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ**
9391373684

**కూర రఘు వీర్**
ప్రధాన ఆచార్యులు
**ఐఐఎంసి కళాశాల**
9246292767

## సమయపాలన మన క్రమశిక్షణ

## సభా కార్యక్రమం

## 'అమృత భారతి' వ్యాసకర్తల ప్రసంగాలు

| అంశం | వ్యాసకర్త |
|---|---|
| సామాజిక పరిణామాలు | డా॥ జయప్రకాశ్ నారాయణ్ |
| పద్యం | శ్రీ బులుసు వేంకటేశ్వర్లు |
| గేయం | డా॥ వడ్డేపల్లి కృష్ణ |
| వచన కవిత్వం | డా॥ ఎస్. రఘు |
| కథ | డా॥ ముక్తేవి భారతి |
| నవల | శ్రీ కస్తూరి మురళీ కృష్ణ |
| విమర్శ | ఆచార్య ఎస్.వి. రామారావు |
| జాతీయవాద కవిత్వం | ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి |
| సినీగీత సాహిత్యం | శ్రీ వి.వి. రామారావు |
| బాల సాహిత్యం | డా॥ పత్తిపాక మోహన్ |
| మినీ కవిత్వం | శ్రీ సబ్బని లక్ష్మీనారాయణ |

## 'మహతి, అమృత భారతి' గ్రంథాల ఆవిష్కరణ



పుస్తకాలను ఆవిష్కరించిన విశ్వనాథం, చిత్రంలో రఘువీర్, ఫణీంద్ర, జస్టిస్ రామలింగేశ్వరరావు, ఎంవీఎస్ ప్రసాద్, జీడిగుంట వెంకటరావు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ఆజాదీ కా అమృత్ మహోత్సవాలను పురస్కరించుకుని 'మహతి, అమృత భారతి' పునర్ ముద్రిత గ్రంధాల ఆవిష్కరణ లక్డీకాపూల్‌లోని ఐఐఎంసీ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు ఐఐఎంసీ ఛైర్మన్ ప్రొ.వంగపల్లి విశ్వనాథం మాట్లాడుతూ.. యువభారతికి పూర్వ వైభవం రావాలని ఆకాంక్షించారు. యువభారతి అధ్యక్షులు ఆచార్య ఫణీంద్ర మాట్లాడుతూ.. అమృత భారతి గ్రంథంలో 50 ఏళ్లలో తెలుగు సాహిత్యంలో వచ్చిన మార్పులపై సాహితీవేత్తల వ్యాసాలు ఉన్నాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ రఘువీర్ మాట్లాడుతూ.. యువతలో జాతీయతా భావ ప్రేరణను కలుగజేసేందుకు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన రంగయ్య నీలావతి ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో అయిదు దశాబ్దాల క్రితం నాటి మహతి గ్రంథాన్ని తిరిగి ముద్రించామన్నారు. 'అమృత భారతి'లో పరిశోధనా వ్యాసాలను రాసిన పలువురు వక్తలు, వివిధ సాహిత్య అంశాల మీద ప్రసంగించారు. గౌరవ అతిథులుగా జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎంవీఎస్.ప్రసాద్ హాజరయ్యారు. యువభారతి కార్యదర్శి జీడిగుంట వెంకట్రావు పాల్గొన్నారు.

## మహతి, అమృత భారతి పుస్తకాల ఆవిష్కరణ



మహతి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ రామలింగేశ్వరరావు

**ఖైరతాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి):** అమ్మలాంటి తెలుగును నేటి యువత మరచిపోకుండా నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నదని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రామలింగేశ్వరరావు పేర్కొన్నారు. యువభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ)ల సంయుక్త ఆధ్వర్యంలో అమృత మహోత్సవాల సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సాహితీ సదస్సులో పునర్ ముద్రించిన మహతి, అమృత భారతి పుస్తకాలను ఆయన విశ్రాంత ఐఏఎస్ ఎంవీఎస్ ప్రసాద్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరరావు మాట్లాడుతూ యువ భారతి లాంటి సంస్థలు మన సంస్కృతి, సాహిత్యాలను రక్షించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువభారతి అధ్యక్షుడు ఫణీంద్ర, ఐఐఎంసీ కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఐఐఎంసీ ఛైర్మన్ ఆచార్య వంగపల్లి విశ్వనాథం, యువభారతి గౌరవాధ్యక్షుడు తిరుమల శ్రీనివాసాచార్య, ప్రతినిధులు వల్లప్పన్న జీడిగుంట వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.



## మహతి, అమృత భారతి గ్రంథాల ఆవిష్కరణ



ఖైరతాబాద్: భారత స్వాతంత్ర్య అమృతోత్సవాలను పురస్కరించుకొని సాహితీ సాంస్కృతిక సంస్థ, యువభారతి, ఐఐఎంసీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో అమృతోత్సవ సదస్సును ఆదివారం కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహతి, అమృత భారతి పునర్ముద్రణ గ్రంథాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షత వహించిన ఆచార్య వంగపల్లి విశ్వనాథం మాట్లాడుతూ.. యువభారతికి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. యువభారతి అధ్యక్షుడు ఫణీంద్ర మాట్లాడుతూ.. అమృత భారతి గ్రంథంలో 50 సంవత్సరాల్లో తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియల్లో వచ్చిన మార్పులపై 11 మంది సాహితీ వేత్తల వ్యాసాలు ఉన్నాయని తెలిపారు. ఐఐఎంసీ కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ మాట్లాడుతూ.. నేటి యువతలో జాతీయతా భావ ప్రేరణను మళ్లీ కలగజేసేందుకు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన రంగయ్య నీలావతి ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో 50 సంవత్సరాల క్రితం వచ్చిన మహతి గ్రంథాన్ని మళ్లీ యువభారతి పర్యవేక్షణలో పునర్ముద్రణకు పూనుకున్నట్లు తెలిపారు.

హైదరాబాద్ సోమవారం 15 ఆగస్టు 2022 నమస్తే తెలంగాణ

# అమృతభారతి, మహతి గ్రంథాల ఆవిష్కరణ



గ్రంథాలను ఆవిష్కరిస్తున్న జస్టిస్ రామలింగేశ్వర రావు, ప్రసాద్, కూర రఘువీర్ తదితరులు

ఖైరతాబాద్, ఆగస్టు 14 : భారత స్వాతంత్ర్య అమృతోత్సవాలు పురస్కరించుకొని సాహితీ సాంస్కృతిక సంస్థ యువభారతి, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ) కళాశాల సంయుక్తంగా ఆదివారం కళాశాల ఆడిటోరియంలో అమృతోత్సవ్ సదస్సును నిర్వహించింది. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎంవీఎస్ ప్రసాద్, ఐఐఎంసీ ఛైర్మన్ ఆచార్య వంగపల్లి విశ్వనాథం, ప్రధాన ఆచార్యులు కూర రఘువీర్‌తో కలిసి 'అమృత భారతి', మహతి పునర్ ముద్రణ గ్రంథాలను ఆవిష్కరించారు. ఆచార్య వంగపల్లి విశ్వనాథం మాట్లాడుతూ.. సాహితీ సాంస్కృతిక సంస్థ అయిన యువభారతికి పునర్ వైభవం తీసుకురావాలని ఆకాంక్షించారు. యువభారతి అధ్యక్షులు ఫణీంద్ర మాట్లాడుతూ.. అమృత భారతి గ్రంథంలో ఈ 50 సంవత్సరాల్లో తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియల్లో వచ్చిన మార్పుల గురించి, పలువురి సాహితీవేత్తల వ్యాసాలు ఉన్నాయని చెప్పారు. కూర రఘువీర్ మాట్లాడుతూ.. నేటి యువతలో జాతీయత భావ ప్రేరణను మళ్లీ కలగజేసేందుకు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన రంగయ్య నీలావతి ఫౌండేషన్ సంస్థ ఆర్థిక సహకారంతో అమృత భారతి, మహతి గ్రంథాలను యువభారతి పర్యవేక్షణలో పునర్ ముద్రించామన్నారు. అలాగే, అనేక సేవా కార్యక్రమాలు మా ఫౌండేషన్ ద్వారా చేస్తామని తెలిపారు.